మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# పేదింటి ఆడపడుచులకు అండగా సీఎం రేవంత్ రెడ్డి:ఎమ్మెల్యే



చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల,మార్చి 23 ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచి షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల నియోజకవర్గం లోని మండలాలు, గద్వాల పట్టణం కు సంబంధించిన 900 మందికి కళ్యాణి లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడ పడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గద్వాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటం జరుతుందన్నారు. ఇదేవిధంగా అభివృద్ధి కొనసాగాలని, గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారన్నారు.అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ విక్రమ్ సింహా రెడ్డి, మాజీ ఎంపిపి రాజారెడ్డి, మాజీ జడ్పిటీసి ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణ రెడ్డి, రామన్ గౌడ్, రాజారెడ్డి, బండారి భాస్కర్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల

### మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి



పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో అతి త్వరలో అన్ని హంగులతో, అత్యాధునిక సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణ సమీపంలోని బీమా ఫేస్ 1 స్టేజ్ 2 పంపు హౌస్ వద్ద, గొల్లపల్లి శివారులో గల ప్రభుత్వ భూములను ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం తీసుకునేందుకు ఆయన ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణంతో మక్తల్ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా చదువులో వెనుకబాటుకు గురైన ఈ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణంతో దశ తిరగబోతుందన్నారు. త్వరలోనే పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, నాయకులు కావలి తాయప్ప, వాకిటి భాస్కర్, గోవర్ధన్, గుంతలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో

# రైతు సంక్షేమానికి పెద్దపీట

### సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్లు అందజేసిన ఎమ్మెల్యే



రైతులకు స్పింక్లర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట, మార్చి 23 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగృహం దమగ్నాపూర్‌లో మండలంలోని దమగ్నాపూర్, అల్లిపూర్, ఉంద్యాల, మద్దూర్, ఏదులాపూర్ గ్రామాలకు చెందిన 40 మంది రైతులకు జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ద్వారా 75 సబ్సిడీ పై స్ప్రిక్లర్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు స్ప్రి క్లర్ల తో తక్కువ నీటితో పంటలు పండించుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. వాణిజ్య పంటలపై రైతులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రతి రైతు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి శృతి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి, ఆత్మలింగం, వజీర్ బాబు, బాలవర్ధన్, గూడూరు శేఖర్, భరత్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని ప్రతి గడపకూ తీసుకెళ్ళాలి

- మాట మార్చలేదు ఇచ్చిన మాట తప్పలేదు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఏఐసీసీ ఆదేశాల మేరకు జై బాపు,
- జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం
- పాల్గొన్న సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు
- చల్లా వంశీచందర్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్
- సతీష్, డిసిసి అధ్యక్షుడు జిఎంఆర్




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌గర్ బ్యూరో మార్చి 23 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎఐసిసి ఆదేశాల మేరకు జై బాపు, జై భీం , జై సంవిధాన్ కార్యక్రమానికి ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా. చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి14 నెలలు అవుతోందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, రెండు దఫాలుగా రైతు భరోసా ఇవ్వడమే కాకుండా, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని , అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుంది అని ఈ విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని, ఇందిరమ్మ ఇండ్లు పథకం గురించి అలాగే రాజీవ్ యువ వికాసం పథకం గురించి ప్రజల్లోకి బలంగా తీసుకు పోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత బాగా లేకపోయినా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పలేదు, మాట మార్చలేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మిథున్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహర్, అవేజ్, ఆజ్మత్ ఆలి, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, లింగం నాయక్, ఏర్పుల నాగరాజు, జహీర్, లీడర్ రఘు, దాసరి సామ్యూల్, రామచంద్రయ్య, నవనీత, ఎం.ప్రవీణ్, రియాజ్, పులిజాల రవికిరణ్, అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలుపు తథ్యం

### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ జోష్యం



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**గద్వాల, మార్చి 23 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఎంపీ డీకే అరుణ జ్యోష్యం చెప్పారు. గద్వాల జిల్లా నూతన బీజేపీ అధ్యక్షుడి రామాంజనేయులు ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్‌వి ఈవెంట్ హాల్‌లో జిల్లా బీజేపీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, ఎంపీ డీకే అరుణ, ఆదోని ఎమ్మెల్యే పార్థ సారధి, నాగర్‌కర్నూల్ బీజేపీ కాంటెస్టస్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, పార్టీ జనరల్ సెక్రటరీ డీకే. స్నిగ్ధారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గద్వాల జిల్లా నూతన అధ్యక్షుడు టి. రామాంజనేయులు సన్మానం కార్యక్రమం నూతన అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీ డీకే అరుణకు గజమాలతో జిల్లా నూతన కార్యవర్గం సన్మానం చేశారు. నూతన అధ్యక్షుడు రామాంజనేయులుని సన్మానించేందుకు బోయ వాల్మీకి కులస్థులు భారీగా తరలి వచ్చారు. తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం అన్నారు. బీజేపీ గెలుపును ఎవ్వరు ఆపలేరని, కార్యకర్తలు ఆత్మ విశ్వాసంతో పనిచేయాలన్నారు. నూతన అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్యకర్తలు, అంతా కస్టపడి పని చేయాలన్నారు. జిల్లా నూతన కమిటీకి,ముఖ్యంగా నూతన అధ్యక్షుడు రామనంజనేయులు కు అభినందనలు తెలిపారు. భూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తారని నమ్ముతున్నాను అన్నారు.70వేల ముస్లింల ఓట్లు ఉన్న ఆదోనిలో బీజేపీ ఎమ్మెల్యే గా పార్థ సారధి గెలిచి వచ్చారన్నారు. పార్థ సారధి గెలుపును స్ఫూర్తిగా గద్వాల ప్రజలు బీజేపీ ని బలపర్చాలన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో 20 వేల మెజారిటీ ఇచ్చి ఇప్పటికే గద్వాలలో బీజేపీ విజయం తద్యం అని కార్యకర్తలు, ప్రజలు నిరూపించారని అన్నారు. తప్పకుండా గద్వాల గెలుస్తాము అన్న నమ్మకం కార్యకర్తలు పెంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని, బీఆర్ఎస్ పార్టీ అరాచకాలను వద్దనుకుని కాంగ్రెస్‌ను గెలిపించా రన్నారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది. బీజేపీ అయితే అధికారం లోకి మాత్రం కాంగ్రెస్ వచ్చిందన్నారు. అయితే మిషపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదన్నారు. ప్రజలంతా ఈ విషయాలను గమనించాలన్నారు. మేము కూడా బీజేపీ తరపున హామీలు ఇచ్చాము కానీ అధికారం కోసం పాకులాడే పార్టీ బీజేపీ కాదన్నారు. ఈ దేశం కోసం, ఇక్కడి ప్రజల ఆర్థిక ప్రగతి కోసం పని చేసే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే మన ప్రధాని మోడీ అన్నారు. కరోనా సమయంలో ప్రపంచమే కూదేలు అయినా ఈ దేశ ఆర్థిక వ్యవస్థని నిలబెట్టిన నాయకుడు మోడీ అన్నారు. రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న నాయకుడు మోడీ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు కిసాన్ సమ్మాన్ యోజనా, సబ్సిడీ వేరువులు ఇస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ అరకొరగా రునమాఫీ చేసి అయిపొయింది అంటోందన్నారు, రైతు భరోసా పూర్తి చేయలేదన్నారు, ఇచ్చిన హామీలు అమలు చేయమంటే ఖజానాలో పైసలు లెవంటున్నారన్నారు, ఉద్యోగులకు డిఏ లు లేవు,పిఆర్సిలు లేవు ఈ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కేంద్రం పైసలతోనే గ్రామాల్లో రోడ్లు వేస్తున్నారన్నారు, మీరు హామీలు ఇచ్చి కేంద్రం నిధులు ఇస్తలేదని నిందలు వేస్తే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా దోచుడే అన్నారు, ఎన్ని ట్రిప్పుల ఇసుక, మట్టి కొట్టారు, ఎక్కడ నుంచి ఎంత వస్తున్నది ఎక్కడ ఎక్కడ భూములు కబ్జాలు చేయొచ్చునని ఇలా పోటీపడి – మిగతా3లో..

## వరి పంట రైతులను నట్టేట

# ముంచిన అకాల వర్షం

- చక్రాపూర్‌లో భారీ వడగండ్ల వాన
- చక్రపూర్‌లో ఒకే రైతు 25 ఎకరాలు వరి పంట వేసి
- పూర్తిగా నష్టపోయానని ఆవేదన



పంటను పరిశీలిస్తున్న అధికారులు (ఇన్‌సెట్లో) వడగండ్ల వర్షం పడడంతో నష్టపోయిన పంట

**మూసాపేట్, మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలోని శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చక్రాపూర్ వేముల దాసరిపల్లి చెన్నంపల్లి గ్రామాలలో అకాల వర్షంతో పాటు భారీగా వడగండ్ల వాన కురవడంతో వరి పంట పూర నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం అగ్రికల్చర్ ఆఫీసర్లకు తహసిల్దార్లకు సమాచారం తెలియజేయగా అగ్రికల్చర్ ఏవో అనిల్ కుమార్, జానంపేట క్లస్టర్ ఏఈఓ సురేష్, చక్రాపూర్, వేముల గ్రామాలను వరి పంటలను పరిశీలించి ఎంతమంది రైతుల వరి పంటలు వర్షం కారణంగా ధ్వంసం అయ్యావని వివరాలను అడిగి తెలుసుకున్నారు. చక్రాపూర్ వేముల దాసరిపల్లి దాదాపుగా 500 ఎకరాలపైన వరి పంట అయిందని వ్యవసాయ అధికారులు గుర్తించారు నష్టపోయిన పంట వివరాలను జిల్లా అధికారులకు పూర్తి వివరాలను పంపిస్తామని అన్నారు. గ్రామస్తులు మేము వరి పంటలు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట వేస్తే పూర్తిగా నష్టపోయామని ధాన్యం మొత్తం నేలపాలు అయిందని లబోదిబోమంటున్నారు. నష్టపోయిన లాభం లేకున్నా పెట్టుబడి మీద పడకుండా ప్రభుత్వం సహాయం చేయాలని వేడుకుంటున్నారు. నష్టపోయిన రైతులలో చక్రాపూర్ రైతులు ప్రకాష్ రెడ్డి , కుర్వా సాయన్న, లక్ష్మారెడ్డి, లిమ్యానాయక్ ,హనుమంతు నాయక్, జాతిర్యా నాయక్, గురుకొండ శ్రీనివాసులు గుడిగండ్ల బాలన్న, తిరుమలి సుగ్రీవ, వేముల రైతులు యుగంధర రెడ్డి సుధాకర్, యాట సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## 2నుంచి రాజ్యాంగ

# పరిరక్షణ పాదయాత్ర

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందుకు
- ప్రతిరోజు నాలుగు గ్రామాల్లో పర్యటించాలి
- గాంధీజీ ఆశయాలను, సిద్ధాంతాలను వివరించాలి
- మీడియా సమావేశంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక
- ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి



మాట్లాడుతున్న చల్లా వంశీ చంద్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23 ప్రభాతవార్త:** ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మహబూ'బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైబావు, జైభీమ్, జైసంవిదాన్ అభియాన్ రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశాన్ని ఇటీవలే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాల సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయని, ఈనెల 28లోపు మండలస్థాయిలో కూడా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై వందేళ్లు పూర్తయిందని, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్నదన్నారు. అంబేద్కర్‌ను పార్లమెంట్లో కేంద్రహోం మంత్రి అమిత్ షా అత్యంత హీనంగా అవమానపర్చారని అన్నారు. అమిత్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీతోపాటు దేశ ప్రజలందరూ డిమాండ్ చేశారని, కాని ఆయన చేయలేదన్నారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఉద్దేశంతో జై బాపు, జైభీమ్, జైసంవిదాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఏడాదిపాటు ప్రతి గ్రామాన్ని సందర్శించేలా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం రెండు గ్రామాలు, సాయంత్రం రెండు గ్రామాలు పాదయాత్ర చేపట్టి మహాత్మాగాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలు. రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కౌత్వాల్, జైబాపు, జైభీమ్, జై సంవిదాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, ఎన్పి వెంకటేశ్, ఏపీ మిథున్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్న వర్గాలు నిరుపేదలను ఆదుకోవాలి

- రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా పాలమూరు రెడ్డి
- సేవా సమితి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి
- ఘనంగా పాలమూరు రెడ్డి సేవా సమితి వార్షికోత్సవం




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



హాజరైన సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23 ప్రభాతవార్త:** పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవాన్ని ఆదివారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలమూరు రెడ్డి సేవా సమితి గత 23 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత నిరుపేదలకు విద్యా వైద్య వివాహాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ, హైదరాబాదులోని రాజా బహదూర్ హాస్టల్స్‌ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా కేంద్రంలో వసతి గృహాలు స్థాపించి ఎందరో విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా సేవాసమితి వెలుగొందుతున్నదని, సేవా సమితి చేసే ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే తాను ఇటీవల ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి సమాజంలోని అన్నివర్గాల మహిళలకు చేయూతనందిస్తూ వారికి జీవనోపాధి కల్పించేందుకు ముందడుగు వేస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు చక్కటి విద్య అందించి సమాజంలో వారిని ఒక బాధ్యతగల పౌరులుగా తయారు చేసి వారిని ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని కోరారు. ప్రతి కుటుంబం వైద్యానికి అవసరమైన మెడికల్ బీమా చేయించుకోవాలని, తద్వారా హాస్పిటల్ ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. అలాగే తాను ప్రవేశపెట్టిన విద్యానిధికి సంపన్న వర్గాలు ఆర్థిక సహాయం అందజేసి విద్యా వ్యాప్తికి కృషి చేయాలని కోరారు. ఏ.పీ. మిథున్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అనేది ఒక టైటిల్ కాదని ఒక గుణం అని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు సహాయపడడమే రెడ్ల గుణమని తెలిపారు. కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని నిరుపేదలు స్వయం ఉపాధి కల్పించుకోవడానికి తగు వివరాలతో వచ్చిన యెడల వారికి రుణ సదుపాయం కల్పిస్తానని అలాగే రైతన్నలకు వ్యవసాయానికి అవసరమైన ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు రుణరూపేణ తక్షణమే అందజేస్తామని తెలిపారు. భక్తమల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ చైర్పర్సన్ సుమతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని రెడ్డి యువతీ యువకులు సకాలంలో వివాహం చేసుకొని కుటుంబ వ్యవస్థను కాపాడాలని,రెడ్డు ఆర్థికంగా ఎదిగి తమ పిల్లలకు మంచి విద్యను అందించి వారు జీవితంలో స్థిరపడే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవ సంచికను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విచ్చేసిన అతిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి హాస్టల్ అధ్యక్షులు ఎం వెంకట రంగారెడ్డి , కాళోజీ నారాయణ్ రావు వైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పి.వి. నందకుమార్ రెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, ప్రముఖ నిర్మాత కే బసిరెడ్డి, ఓఆర్ఎఫ్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సలహాదార్లు మద్ది అనంత రెడ్డి, రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి ఎన్.సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, జిల్లాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.నారాయణ రెడ్డి, మందడి మెగా రెడ్డి వెంకట రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, వెంకట్ రెడ్డి , మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతి , స్వరూప ,శోభా, వరలక్ష్మి, నర్మదా, శశికళ, హేమలత, అనిత, వనజ, వంశీలత మరియు అధిక సంఖ్యలో రెడ్డి బంధువులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి యువతిని ఆదుకున్న యువశక్తి ఫౌండేషన్

**ఖిల్లాఘణపురం, మార్చి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్కిమియాన్‌పల్లి గ్రామానికి చెందిన జంగం నాగమ్మ గత కొంతకాలంగా వెన్ను నొప్పితో బాధ పడుతోంది. నడవలేక పోతుండటంతో ఎస్‌విఎస్ మహబూబ్ నగర్ ఆసుపత్రిలో చేర్పించగా వెన్ను భాగంలో కండ వచ్చిందని ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. రక్తహీనతతో ఆపరేషన్ చేయడానికి ఇబ్బంది అవుతుందని బి పాజిటివ్ రక్తం కావాలని వైద్యులు సూచించడంతో ఆదివారం యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మధుకు సమాచారం అందించారు. స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వారు వెంటనే కౌకుంట్ల గ్రామానికి చెందిన రఘు గౌడ్ ద్వారా రక్తదానం చేయించి ఆమె ను ఆదుకున్నారు. రక్తదానం చేసి ఆపరేషన్‌కు సహకరించిన రఘు గౌడ్ తో పాటి యువశక్తి ఫౌండేషన్ వారికి గ్రామస్తులతో పాటు నాగమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



రక్తదానం చేస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు రఘు గౌడ్

## తాగు నీటి కోసం కాలనీవాసులు రాస్తారోకో

**అమరచింత, మార్చి 23 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని రాంనగర్ లో వారం రోజులుగా త్రాగునీరు సరపర చేయకపోవడం వల్ల కాలనీవాసులు ఆదివారం ఖాళీ బిందెల పట్టుకొని రోడ్డుపై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. కాలనీవాసులు రాస్తారోకో నిర్వహించడంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని రాస్తారోకో నిర్వహిస్తున్న కాలనీవాసులకు మద్దతుగా సిపిఎం మండల నాయకులు బి వెంకటేష్ మాట్లాడుతూ, రాంనగర్ లో గత వారం రోజులుగా త్రాగునీటి రాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే కాలిన వాటర్ ట్యాంకులు ఏర్పాటుచేసి త్రాగునీటిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. త్రాగునీటి సమస్యను మున్సిపల్ అధికారులు పరిష్కరించకుంటే కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసుల పాల్గొన్నారు.



త్రాగునీటి కోసం అమరచింతలో రాస్తారోకో

## మందకృష్ణ మాదిగకు క్షీరాభిషేకం

**ఖిల్లాఘణపురం, మార్చి 23 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ ఏబీసీ కోసం సుదీర్ఘకాలం 34 సంవత్సరాల పాటు అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదికకు ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఘణపురం వారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ఏర్పడినందున మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని వారు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు పలు కళాశాలలో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు శ్యామ్, కార్యదర్శి ఆంజనేయులు, కదిరే రాములు, గంగని రాములు, యాదయ్య, చంద్రయ్య శివ, రమేష్, కురుమయ్య పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

## దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

**ఆత్మకూరు, మార్చి 23 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని ధూప దీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని దూపదీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు లక్ష్మి కాంతాచార్యులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ జోషి తదితరులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేసినట్లుగా వారు తెలిపారు. ఆదివారం రోజు హైదరాబాదులోని దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ నివాసంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు హాజరై వనపర్తి జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చూసి ప్రభాతవార్తకు వివరించారు. అంతేకాకుండా వనపర్తి జిల్లాలోని పలు దేవాలయాలకు ప్రహరీ గోడల నిర్మాణంతో పాటుగా తగిన రక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా వారు కోరినట్లుగా తెలిపారు.



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ విడుదల చేస్తున్న పంచాంగ ఆవిష్కరణలో పాల్గొన్న వనపర్తి అధ్యక్ష కార్యదర్శులు

## రాజు నాయక్ తండవాసుల గంప జాతర

**కోయిలకొండ, మార్చి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉమ్మడి కేశవాపూర్ గల రాజు నాయక్ తండ గ్రామపంచాయతీ వాసులు ఆదివారం గంప జాతర నిర్వహించారు. పిల్లాపాపలతో సహా గ్రామం వదిలి సమీపంలోని అడవి ప్రాంతాలకు, పంట పొలాలకు గిరిజనులు గుంపులు గుంపులుగా వెళ్లారు. గ్రామంలో నుంచి భారీగా ఊరేగింపుతో బయలుదేరారు. అనంతరం గిరిజనుల సాంప్రదాయం ప్రకారం కులదేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనులు ఆడి పాడుతూ నృత్యాలు చేస్తూ గడిపారు. పంట పొలాల్లో, అడవి ప్రాంతాల్లో వంటకాలు చేసి వనభోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎం రాము నాయక్, వెంకట్ నాయక్, కే చంద్రశేఖర్ నాయక్, గోపాల్ నాయక్, విక్రమ్ నాయక్, ఆర్ హనుమంతు నాయక్, ఎల్ సి.బీముడు నాయక్, ఆర్.నారాయణ నాయక్, గోవిందు నాయక్, ఎల్‌సి. రాజు నాయక్, వెంకటయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు



గంప జాతరలో గిరిజనులు

## మద్దూర్‌లో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు పట్టించుకోని అధికారులు

**మద్దూర్, మార్చి 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా గుట్కాలు అమ్ముతున్న అధికారులు ఏం మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు అంటున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి గుట్కాలు మద్దూర్‌కు సరఫరా చేస్తున్న ఈ ఒక్క అధికారి కూడా తనిఖీ చేయడం లేదు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు దగ్గర ఎటువంటి తనిఖీ లేకపోవడం వలన విచ్చలవిడిగా రవాణా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గుట్కా నిషేధం విధించిన మద్దూర్‌లో మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాలు కొనసాగుతున్నాయి. మద్దూరులో ప్రతి కిరణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్ముతున్న అధికారులు చూసి చూడనట్లుగా వెళ్ళిపోతున్నారు. గుట్కా తినడం వలన యువకులు క్యాన్సర్ వ్యాధి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డుపైకి వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దురులో అధికారుల నిర్లక్ష్యం వలన మామూళ్లు తీసుకొని వదిలి పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. పలుమార్లు అధికారుల దృష్టికి మహిళలు తీసుకువెళ్లిన ఇటువంటి స్పందన కరువైందని పలువురు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే గుట్కా అమ్మకాలను నిషేధించాలని వారు కోరుతున్నారు.

### ఇమామ్ మోజాన్‌లకు బట్టలు పంపిణీ

**మద్దూర్, మార్చి 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజు రంజాన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ము స్లిం సోదరులకు బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జామ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమూద్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఉస్మాన్. ఖలీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం



చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



భగత్ సింగ్ కు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు



అమరచింతలో నివాళులర్పిస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్,మార్చి 23 ప్రభాతవార్త:** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి భారతదేశం స్వతంత్రం కోసం సాగుతున్న మహోద్యమంలో 1919 లో జరిగిన జలియన్ వాలాబాగ్ సంఘటనలో 12 ఏళ్ల పసిప్రాయంలో తన ఇద్దరు మిత్రులతో కలిసి స్వతంత్ర ఉద్యమ పోరాటంలో భగత్ సింగ్ పాల్గొన్నాడని బ్రిటిషర్ల పై తిరుగుబాటులో 23 ఏళ్ల వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన నిజమైన దేశభక్తుడని తమ ప్రాణ త్యాగం ద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వతంత్రం సిద్ధించాలని వారు కలలు కన్నారని అలాంటి యువకిశోరాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని 78 ఏళ్ల స్వాతంత్రంలో ఇంకా విద్యా, ఉద్యోగాల కోసం వైద్యం కోసం పోరాడుతూనే ఉన్నామని నిరక్షరాస్యత, నిరుద్యోగం ఉంటే సామాజిక రుగ్మతలను రూపుమాపాల్సిన బాధ్యత యువత పైనే ఉందని ఆ యువత సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామిక అసమానతలు లేని భారత దేశాన్ని నిర్మించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామకృష్ణ,మీసాలగణేష్,కమలాకర్,రాజు,శివ ,పూజిత, శ్రీలత, సంగీత, రాజేశ్వరి, కిరణ్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**గిరిజన సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఏం బాల్య నాయక్**

**పానుగల్, మార్చి 23 ప్రభాతవార్త :** నేడు యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని కుల మతాలకు అతీతంగా ముందుకు సాగాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండా గ్రామాల్లో ఆదివారం సిపిఎం యువజన సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బాల్య నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరి కంభం ఎక్కిన మహానీయుడు భగత్ సింగ్ అన్నారు. 200 సంవత్సరాల సహజ వనరుల సంపద దోచుకుంటూ వెళ్తుంటే బ్రిటిష్ పాలనపై పోరాటాన్ని కొనసాగించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని గుర్తు చేశారు. దేశం కోసం కష్టజీవుల రాజ్యం రావాలి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాడి ఉరి కుంభం ఎక్కిన మహానీయుడు భగత్ సింగ్ అని ఆయన ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని యువకులను సూచించారు. ఉపాధి అవకాశాలు చాలని ప్రజలకు కూడు గుడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఈ సమస్యల కోసం పోరాటాన్ని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా నాయకులు కృష్ణయ్య, శివ, లిటిల్ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్ శేఖర్ యాదవ్, కురుమయ్య, నాగరాజు ,సిపిఎం నాయకులు బాబు నాయక్ ,రవికుమార్, చిట్టెమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

**భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమాలకు సిద్ధం కావాలి**

**అమరచింత, మార్చి 23 ప్రభాతవార్త :** బ్రిటిష్ సామ్రాజ్యా వాదానికి వ్యతిరేకంగా పోరాడిన షాహిద్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల నాయకులు బి వెంకటేష్, అజయ్ యువతకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్రం సమానత్వం కోసం యువకులను ఏకం చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ దేశానికే ఆదర్శంగా నిలిచారని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. అలాగే అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పూలమాలలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**విప్లవ వీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతి**

**పెబ్బేరు, మార్చి 23 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో మండల కేంద్రం లో భగత్ సింగ్, రాజుగురు సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతి సభను నిర్వహించుకోవడం జరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం మాజీ ఎంపీటీసీ జి బాలయ్య పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా సాయిధ పోరాటాన్ని ఎంచుకుని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తమ ప్రాణాలను త్యాగం చేసి, ఉరి కంభమెక్కిన భగత్ సింగ్, రాజ్‌గురు ,సుఖదేవ్ ఆశయాల కోసం నేటి యువతరం మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన ఆవశ్యకత నేడు భారతదేశంలో నెలకొని ఉన్నదని భారతదేశ యువతి యువకులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎం డి పెద్దరాజా, సిపిఎం నాయకులు భాస్కర్, హమాలి సంఘం నాయకులు ఆంజనేయులు, నరసింహ, గంగాధర్, ఉషన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు**

**ఉప్పునుంతల, మార్చి 23 ప్రభాతవార్త :** భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు ఆదివారం అచ్చంపేట పట్టణంలో సిపిఐ వారి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం సిపిఐ నాయకులు అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి పెరుముల గోపాల్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ డ్రైవర్ల అందరూ పాల్గొని విజయవంతం చేశారు. భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని గోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, హరి సింగ్ ఖాజా మీయా,చౌక అక్బర్, ఖాజా అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

**అమరవీరులకు ఘన నివాళులు**

**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి వీర మరణం పొందిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కిరణ్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణంలో పిడిఎస్‌యూ, సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురు చిత్రపటా లకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకులు అజయ్, గోపి,జ్యోతి, వెంకటేష్, స్వాతి, పౌర్ణమి, నాని, రాజు పాల్గొన్నారు.



ఘనంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

**భరతమాత ముద్దు బిడ్డలకు ఘనంగా నివాళులు**

**ఖిల్లాఘణపురం, మార్చి 23 ప్రభాతవార్త :** భరతమాత ముద్దు బిడ్డలు స్వతంత్ర భారతదేశ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉరికంబాన్ని ముద్దాడిన కృపవీరులు. భగత్ సింగ్ రాజ్గురు, సుఖదేవ్‌ల వర్ధంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కమ్మరి గోపి కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ బొట్టు శ్రీను, గ్రామస్తులు బాల ప్రకాష్ ,గాండ్ల నరేందర్ ,బెస్త భాస్కర్ ,విజయ్ కుమార్, రాములు పలువురు యువకులు పాల్గొన్నారు.



చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



భగత్ సింగ్ కు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు



అమరచింతలో నివాళులర్పిస్తున్న నాయకులు

## కొనసాగుతున్న రంజాన్ ఉపవాస దీక్షలు

**ఉప్పునుంతల మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పలువురు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జిలాని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇస్లాం పవిత్రమైన మాసం రంజాన్ ముస్లింలకు పవిత్రమైన నెలగా పరిగణించబడుతుంది. ఇది ఉపవాసం (రోజా), ప్రార్థన, ధ్యానం, దానధర్మాలు వంటి పుణ్యకార్యాలకు అంకితమైన సమయం రంజాన్ నెలలో ప్రవక్త ముహమ్మద్ వారికి పవిత్ర ఖురాన్ గ్రంథం ప్రబోధించబడినదనే నమ్మకం ఉంది. రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యోదయానికి ముందు సహర్ భోజనం చేసి, సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ భోజనం చేస్తారు. ఈ మధ్య వ్యవధిలో ఆహారం, ద్రవాలు తీసుకోకుండా ఉపవాసం పాటిస్తారు. శరీరాన్ని నియంత్రించుకోవడం ద్వారా మానసిక స్థితిని మెరుగుపరచుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. రంజాన్ ఉపవాసం కేవలం భౌతిక పరిమితుల మధ్య నడిపే దీక్ష కాదు. ఇది ఓ భక్తి యాత్రగా, మానవ సంబంధాలను మెరుగుపరిచే పద్ధతిగా భావించబడుతుంది. క్రూరమైన మాటలు, అసహనం, కోపం, అనైతికతల నుంచి దూరంగా ఉండేందుకు ఈ ఉపవాసం ముస్లింలను ప్రేరేపిస్తుంది. సహాయసహకారాలు, దాతృత్వం ఈ పవిత్ర నెలలో దాతృత్వం, పేదలకు సహాయం, సామాజిక సేవ ముఖ్యమైన అంశాలు. అనేక మంది ధనవంతులు జకాత్ (ధన సదకా) ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. రంజాన్ చివర్లో ఇద్‌ఉల్‌ఫిత్ర్ అనే పండుగను ఘనంగా జరుపుకుంటారు, దీంట్లో అందరికీ సంతోషాన్ని పంచే ఆనందం ఉంది. ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఉపవాసం వల్ల శరీరం డిటాక్స్ అవుతుంది. జీర్ణక్రియకు విశ్రాంతి లభిస్తుంది. ఉపవాసం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. రంజాన్ ఉపవాసం ఓ ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, మానవ సంబంధాల బలపర్చడానికి, సామాజిక సమగ్రత పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇది ఓ అనుభవాత్మక యాత్ర, ఓ అంతర్గత మార్పు కోసం చేసే ప్రయత్నం.



ఉప్పునుంతల మజీద్ ప్రాంగణంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

### వడ దెబ్బ బారిన పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

**అలంపూర్,మార్చి23ప్రభాతవార్త:** రోజు రోజుకు ఎండలు మండుతున్నాయని ప్రజల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ సారథ్యంలో డిపిఆర్ఓ ఆరిఫుద్దీన్ అధ్యర్యంలో అలంపూర్ మండలం భైరంపల్లి గ్రామములో ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల నేతృత్వంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రతలో జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని ప్రజలకు ఆట పాటలతో వివరించారు. ఆహ్లాదకరమైన గాలి కొరకు చెట్ల కింద ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు, కళాకారులు రమా దేవి, కవిత, హజరత్, కేశవులు, భూపతి, స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

### కనువిందు చేసిన వడగండ్ల వాన

**నవాబుపేట, మార్చి 23 ప్రభాతవార్త :** మండుతున్న ఎండలతో వేడిమి ఉక్కపోతకు గురవుతున్న ప్రజలకు శనివారం రాత్రి వడగళ్ల వానతో కనువిందుతో పాటు చల్లని గాలులతో ఉపశమనం లభించింది. శనివారం మండల కేంద్రంలోని కారూరు గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామస్తులకు రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా కురిసిన వర్షంతో పాటు గోలీల ఆకారంతో వడగల్లు కూడా పడటంతో కారూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజల చూపులను ఆకట్టుకున్నాయి. నేలపై మల్లెపూలు జల్లినట్లు వడగళ్లతో రోడ్లు తెల్లగా కనిపించాయి. చల్లటి వర్షంతో ప్రజలకు ఉక్కపోత నుండి కాస్త ఉపశమనం లభించినట్లు తెలిపారు.



## 29వ వారం అన్నదానం

**నవాబుపేట, మార్చి 23 ప్రభాతవార్త :** ప్రతి ఆదివారం నవాబుపేట మండల కేంద్రంలో జరిగే అన్నదాన కార్యక్రమం 29వ వారం కూడా విజయవంతంగా కొనసాగించారు. అనంతరం పర్వతాపూర్ మైసమ్మ ఆలయ సమీపంలో గల వానర సైన్యానికి పండ్లతో పాటు వాటికి ఆహారం అందజేశారు. జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే సంత వినియోగదారులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగిస్తూ వారి ఆకలిని తీర్చుకుం టున్నారు. కార్యక్రమంలో జెకె ట్రస్ట్ మెంబర్స్ సంతకు వచ్చే వినియోగదారులు పాల్గొన్నారు.

## క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

**మక్తల్ సిఐ రామ్‌లాల్**



క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలలో విశేషంగా రాణించడం ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, అలాగే భవిష్యత్తు కూడా బంగారుమయం అవుతుందని మక్తల్ సీఐ రామ్‌లాల్ పేర్కొన్నారు. ఇటీవల జాతీయస్థాయి షూటింగ్ బాల్, సైక్లింగ్ పోటీల్లో పాల్గొని అసమాన క్రీడా ప్రతిభను కనబరిచి బంగారు, వెండి పతకాలను సాధించిన క్రీడాకారులను ఆదివారం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలలో రాణించి జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పతకాలు సాధించడం ద్వారా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. క్రీడలతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు విశేష కృషి చేస్తున్న విశ్రాంత పిఈటి బి.గోపాలంను ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్య ఆంజనేయులు, శివకుమార్, రమేష్ కుమార్, క్రీడాకారులు అనూష, అఖిల, శ్రావణి, గాయత్రి, రాజేష్, స్వప్న, నవ్య శ్రీ, మేఘవర్ష, సురేష్, అరుణ, కవిత, దేవకమ్మ, రమేష్ కుమార్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలుపు తధ్యం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అక్రమసంపాదనకు అలవాటు పడిపోయారన్నారు.గత బీఆర్ఎస్ సర్కారులానే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అక్రమంగా దోచుకొంటున్నారన్నారు. ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో వీళ్ళకు సోయి లేదన్నారు, నేను ఎక్కడికి పోలేదని నేను మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పటికీ, ఎల్లప్పుడు మీకు ఫోన్ లో అందుబాటులోనే ఉంటాను అన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో వచ్చి వాల్లిపోతా మీరు కస్టపడి పని చేయండి, మీకు నేనున్నా అని భరోసా ఇచ్చారు.కార్యకర్తల్లో ఓవర్‌కాన్ఫిడెన్స్ ఉండొద్దని,ఎప్పుడు ఏఎన్నికలు వచ్చిన కార్యకర్తలు ముందుండి గెలువు సాధించాలన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పని చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడుగా రామాంజనేయులు అందరిని కలుపుకు పోవాలన్నారు. పార్థ సారధి కామెంట్స్ ఎంపీ డీకే అరుణ మీకు నాయకురాలిగా ఉండటం మీ అదృష్టం అన్నారు, అరుణ ఒక్క గద్వాల నాయకురాలే కాదని ఢిల్లీ స్థాయిలో పేరున్న నాయకురాలన్నారు, అరుణ ఆధ్వర్యంలో గద్వాలలో బీజేపీ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జయలక్ష్మి, గద్వాల ,అలంపూర్ పోటీచేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణవేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**టిఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు నివాళి**

**మహబూబ్‌నగర్, మార్చి 23 ప్రభాతవార్త:** షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం, పరాయి పాలన అంతం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి ఈ దేశ యువతకు స్వేచ్ఛ, స్వాతంత్రంగా బతకడమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని చాటిచెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం కోసం, కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, విద్యార్థులు ప్రయత్నించాల్సిన అవసరం ఉన్నదన్నారు. భారత రాజ్యాంగానికి వచ్చిన ప్రమాదాన్ని పసిగట్టి ఐక్యత సాధించడానికి కుల, మత ప్రాంత వైషమ్యాలు లేకుండా ప్రజలందరి ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.ఈకార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు కె.రవికుమా ర్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి,జిల్లా కార్యదర్శులు హేమంత్, కిష్ట్య నాయక్, జయంతి, శివరాజ్, జిల్లా నాయకులు లీ. రాములు, శంకర్ నాయక్, వేణుగోపాల్ వర్మ, ఎం శ్రీనివాస్, వెంకటయ్య తదితరులలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్, టీ స్టాళ్లు ముమ్మరంగా తనిఖీలు..

**టీ స్టాల్‌లో నాసిరకమైన చాయ్ పత్తి వాడొద్దని హెచ్చరిక : జిల్లా అధికారి మనోజ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:**జిల్లాలోని సూపర్ మార్కెట్లలో నాసిరకమైన వస్తువులతో పాటు కాలం చెల్లిన వస్తువులను అమ్మకాలు జరుపుతున్నారని ఫిర్యాదులు అందడంతో శనివారం నాగర్‌కర్నూల్ ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి మనోజ్ జిల్లా కేంద్రంలోని మోర్, సూపర్ మార్కెట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులోని వస్తువులను నాణ్యత ప్రమాణాలు, కాలం చెల్లిన బార్కోడ్ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మోర్ సూపర్ మార్కెట్‌పై కేసు నమోదు చేయడంతో పాటు మరికొన్ని పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిసరాల్లో ఉన్న ఆన్ ఆంటీ టీ స్టాల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజారోగ్యంపై ప్రభావం చూపే నాసిరకమైన టీ పొడి వాడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీ గ్లాసులు వాటర్ జగ్గు ఇతర పరిసరాలు సూచి శుభ్రత పాటించాలన్నారు.

**రాజీవ్ యువ వికాసం పథకం కోసం**

## యువతీ,యువకులు దరఖాస్తు చేసుకోండి..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్**

**కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:**తెలంగాణ యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రూ.6 వేల కోట్లతో ప్రారంభించిన ఈ రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుంది ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని,మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ తెలిపారు.

## స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన దేశభక్తుడు

**విప్లవ జ్యోతి భగత్ సింగ్ : రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్**

**తెలకపల్లి,మార్చి23 ప్రభాతవార్త:** స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కిశోరం, దేశభక్తుడు, విప్లవ జ్యోతి భగత్ సింగ్ అని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతిని మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తుడు విప్లవ వీరుడు భగత్ సింగ్, ఆయన సహచరులు రాజగురు, సుఖదేవ్‌లు అని అన్నారు.యువత వారి స్ఫూర్తితో దేశంలో మతోన్మాద శక్తులను, వివక్షతను రూపుమాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాల లక్ష్మణ్‌తో పాటు మండల అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగయ్య ,రామస్వామి, బాలరాజు, మైసమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా మొరం తరలింపు

**మాగనూరు, మార్చి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కృష్ణ మండలం నుండి మాగనూరు మండలంలో వివిధ గ్రామాలకు మొరంను టిప్పర్ల ద్వారా భారీగా తరలించడం జరుగుతుంది. రోజుకి దాదాపుగా 20 నుండి 30 టిప్పర్లు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు పత్రికలో ప్రచురితమైనప్పటికీ కూడా పోలీస్ యంత్రాంగం గాని రెవిన్యూ సిబ్బంది గానీ ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయం పట్ల ప్రజలు భారీగా అధికారులకు ముడుపులు అందుతున్నాయని అందువల్ల మొరం తరలించిన కూడా చూసిచూడినట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాలలో పేగడబండ నుండి వివిధ రకాల ఇటుక బట్టీలకు రోజు మొరం తరలిస్తున్నట్టుగా ఈ విషయం పట్ల అధికారులు వారికి సహకరిస్తున్నట్టు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తహసిల్దార్ సురేష్ వివరణ కోరగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు ఇవ్వలేదని తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కోయిలకొండ, మార్చి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో పెద్ద మసీద్ దగ్గర మండల గౌడ సంఘం అధ్యక్షుడు వై.పవన్ కుమార్ గౌడ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులంతా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి సోదరుడు అభి జయ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య పాల్ రెడ్డి, రవి నాయక్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, నాయకులు పిట్ల శేఖర్, ఎం రామస్వామి, బండి నాగరాజు, గౌస్, దస్తగిరి, సిరాజుద్దీన్, పెరికివీడు రమేష్ ముదిరాజ్, తిరుమలంపల్లి సురేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త :** ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన చందాపూర్ గ్రామానికి చెందిన సిరిపే మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకొని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని చందాపూర్‌లోని మహేష్ నివాసానికి ఆదివారం ఎమ్మెల్యే ప్రత్యేకంగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయాన్ని త్వరితగతిన కుటుంబానికి అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత ఆర్థిక సహాయంగా మహేష్ తల్లిదండ్రులు పోలప్ప, భీమమ్మలకు నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, నాయకులు కావలి తాయప్ప, గోవర్ధన్, గుంతలి రవికుమార్, వాకిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై మహిళా రైతులకు వ్యవసాయ యంత్రాల పనిముట్లు

**ఈనెల 26 లోగా దరఖాస్తులు చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి రవికుమార్**

**ఇటిక్యాల,మార్చి23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఉమ్మడి మండలంలోని మహిళా రైతులకు ఎస్ఎమ్ఎఎమ్ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ పథకం ద్వారా 50శాతం రాయితీపై తెలంగాణా ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. రూ.1లక్ష 85వేలతో 14 యూనిట్లు ఇటిక్యాల మండలానికి రాయితీ పై మంజూరు కావడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు 5 ఉండగా 4 జనరల్ మహిళకు, ఒకటి ఎస్సి మహిళా రైతుకు, తైవాన్ స్ప్రేయర్లు ఐదింటిలో 4 జనరల్ మహిళలకు 1 ఎస్సి మహిళకు,రాయితీ రుసుము 9 వేలు ఒక్క టికి. రోటో వేటర్లు 2, రాయితీ రుసుము 48వేలు 2 జనరల్ మహిళలకు.కల్టివేటర్,ఎంబీ ప్లవ్, కేజీవీల్లు2 1జనరల్ మహిళకు1 ఎస్సి మహిళకు రాయితీ రుసుము 19వేల 3 వందల 33 రూపాయలు ఒక్కోదా నికి అదేవిధంగా ఎర్రవల్లి మండలంలో 1 లక్ష 7 వేల రూపాయలతో 7 యూనిట్లు ఎర్రవల్లి మండల పరిధిలో రాయితీ పై మంజూరు కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.బ్యాటరీ స్ప్రేయర్లు 2 మంజూరు కాగా 2 జనరల్ మహిళ రైతులకు ఒక్కోదానికి వెయ్యి రూపాయలు అలాగే తైవాన్ స్ప్రేయర్లు 2 ఇందులో 2 జనరల్ మహిళలకు రాయితీ రుసుము ఒక్కో దానికి 9 వేలు రోటో వేటర్లు 1 రాగా 1 జనరల్ మహిళకు రాయితీ రుసుము ఒక్కో దానికి 48వేలు. కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజీవీల్‌లు 2 మంజూరు కాగా 1 జనరల్ మహిళకు, 1 ఎస్సి మహిళకు రాయితీ రుసుము 19 వేల 3 వందల 33 రూపాయలు ఒక్కోదానికి రేట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇవి కాకుండా అలంపూర్ డివిజన్ స్థాయిలో బండ్ ఫార్మర్ 1, ఎస్సి మహిళకు 13వేల రూపాయలకు. అంతేకాక పవర్ వీడర్లు 1, జనరల్ మహిళా, 35వేల బ్రష్ కటర్లు 1, జనరల్ మహిళా, 35వేల రాయితీ ఉంటుందని సిడ్ కమ్ ఫర్టీలైజర్ డ్రిల్, జనరల్ మహిళకు రాయితీ 30 వేలు పవర్ టిల్లర్లు 1, జనరల్ మహిళకు రాయితీ 1 లక్ష ట్రాక్టర్లు 1, ఎస్సి మహిళకు రాయితీ 5 లక్షలు. అలాగే వరి గడ్డి కట్టలు కట్టే యంత్రాలు 1, జనరల్ మహిళకు రాయితీ 1 లక్ష. డ్రోన్ 1, జనరల్ మహిళకు, రాయితీ 5 లక్షలు చొప్పున ప్రభుత్వం మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పరికరాలు అలంపూర్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందించనున్నారని ఈ రాయితీని పొందేందుకు ఈ యంత్రాలను పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలని పట్టాదారు పాసుబుక్కు.ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమేనని అర్హులైన రైతులు ఈ నెల 26 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



ఇఫ్తార్ విందులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,మార్చి23 ప్రభాతవార్త:**ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అల్లా పేరును స్మరిస్తూ 30రోజుల పాటు చిన్న పెద్ద అని తేడా లేకుండా ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ దైవచింతలలో నిమగ్నమవుతారని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్‌హాల్‌లో మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పాల్గొని ముస్లిం నాయకులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్రను ఎమ్మెల్యే అభినందించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. అనంతరం ముస్లింసోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలను అందజేసి ముస్లిం సోదరులతో దీక్షను విరమింపచేశారు. అల్లా ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేష్ రెడ్డి అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిని శాలువాతో పుష్పగుచ్ఛంతో సునేంద్ర సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్, మాజీ కౌన్సిలర్ నిజాముద్దీన్, నాయకులు ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీర్, సలీం, పఠాన్, అబ్దుల్లా ఖాన్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:**సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో పాలమూరు చౌరస్తాలో సర్దార్ షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్ననాటి నుండే ఆంగ్లేయుల పరిపాలన వారి దోపిడీ విధానం పరదేశీ పాలకుల పెత్తనంపై తిరుగుబాటు చేశాడని, కేవలం 23 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా ఆయన సహచరులైనటువంటి రాజగురు సుఖదేవులతో పాటు దేశ స్వతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన పోరాటయోధుడని ఆన్నారు. 1907లో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించిన భగత్ సింగ్ వారి బంధువులు కుటుంబ సభ్యులు అంతా దేశ విముక్తి పోరాటంలో ఉన్నారని వారి స్ఫూర్తితో 11 ఏళ్ల వయసు నుండే స్వతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా అనేక రచనలు చేశాడని, ఆయన రాసిన వ్యాసాలు ప్రజలను కదిలించాయని తెలిపాడు. ఈనాడు ఆయన చరిత్రను కనుమరుగు చేయటం కోసం పుస్తకాలలో పాఠ్యాంశాల నుండి తొలగించడం ప్రభుత్వ కార్యాలయంలో ఫోటోలు తీసివేయడం చూస్తే బాధ కలుగుతుందని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత అర్థం చేసుకుని దేశం కోసం దేశ ప్రజల కోసం తమ వంతు కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని ఆనాడు స్వాతంత్రం కోసం జాతీయ మతం కులం ప్రాంతం అని తేడా లేకుండా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పులిజాల పరశురాములు, యుటిఎఫ్ మాజీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు రామార్జున్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ జంగయ్య, సివిల్ సప్లై గోదాము హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య, సిఐటియు నాయకులు రాజు, నరేష్, మల్లేష్, కెవిపిఎస్ నాయకులు రాధాకృష్ణ, జగన్, ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 306 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**161 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీచేసిన ఎమ్మెల్యే**



కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల,మార్చి23ప్రభాతవార్త:**అల్లంపూర్ నియోజకవర్గంలోని అల్లంపూర్ , ఐజ, వడ్డేపల్లి,రాజోలి,మానవపాడు.ఉండవెల్లి, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలలో 306మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా 306మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 161 మందికి చెక్కులను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుకగా ప్రభుత్వం రూ. లక్ష 116 రూపాయలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని ప్రభుత్వం పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను తీసుకొని లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 306 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 6 లక్షల 35 వేల 4 వందలు 96ల విలువగల కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కులు అలాగే సీఎంఆర్ఎఫ్ 161 మంది లబ్ధిదారులకు రూ.40 లక్షల విలువగల చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల రెవెన్యూ అధికారులు రమణ, మనోహర్, షంషీర్, నరేష్, శ్రీనివాసులు, అలీ భాష. ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి,బాలకృష్ణారెడ్డి, రంగారెడ్డి, కిషోర్, గిడ్డారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

**ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, మార్చి 23 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నిలబెట్టుకుంటున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామన్నారు. గ్రామంలో ఐదు లక్షలతో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అందిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడంపై లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు ధనుంజయ, కమలాకర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మామిళ్ళపల్లి ఆలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే మృత్యుంజయ హోమం

**ఉప్పునుంతల, మార్చి 23 ప్రభాతవార్త :** అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని నేడు సోమవారం ఉదయం 8 గంటలకు మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో మృత్యుంజయ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నర్సింహారావు తెలిపారు . ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు,పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించే హోమం మంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వేముల నర్సింహారావు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్యంగా తిరిగి ప్రజల సేవలో పాల్గొనేలా స్వామివారిని ప్రార్థిస్తూ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, వేణుగోపాల్ రావు (సీనియర్ న్యాయవాది)లు పిలుపునిచ్చారు. వేద పండితుల తో శాస్త్రోక్తంగా మృత్యుంజయ హోమం నిర్వహించడం జరుగుతుందని, అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల చైర్మన్లు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మృత్యుంజయ హోమం కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## నూతన జిల్లా బిజెపి అధ్యక్షుడ్ని సన్మానించిన మండల బిజెపి నాయకులు

**ఇటిక్యాల, మార్చి 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధిష్టానం జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా రామాంజనేయులు నియమించగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఈవెంట్ హాల్లో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, మహేష్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే మండలం మాజీ బీజేవైఎం అధ్యక్షుడు రాజేష్ సాగర్, జిల్లా మాజీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి, నూతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులును కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖానాపూర్ గ్రామంలో వడగండ్ల వాన

**రాజాపూర్,మార్చి23 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో కొద్దిసేపు వడగండ్ల వర్షం కురవడంతో మామిడి తోట రైతులు ఆందోళన చెందారు. ఇప్పుడిప్పుడే మామిడి కాయలు కాస్తున్న సమయంలో వడగండ్ల వర్షం కురవడంతో మామిడికాయలు నేల రాలుతాయని వారు ఆవేదన చెందుతున్నారు. ఖానాపూర్ గ్రామంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసినట్లు పలువురు రైతులు తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

**కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:**అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వంగూరు మండలం డిండి చింతపల్లి నుండి ఒక లారీ అక్రమంగా ఇసుక రవాణాను తరలిస్తుండగా, జెపినగర్ వద్ద రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలింపు చేస్తుండగా పట్టణంలో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.

## తిర్మలాపూర్ గ్రామంలో ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

**రాజాపూర్,మార్చి23 ప్రభాతవార్త:**రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ బోనాల పండుగను జరుపుకున్నారు. అమ్మ వారికి నైవేద్యంతో కూడిన బోనాన్ని సమర్పించి, ఎద్దుల బండ్లు, మహిళల నృత్యాలు, ఆటపాటలతో బోనాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ భద్రాచలం కళ్యాణ తలంబ్రాలు బుకింగ్

**తెలకపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ కర్గో సెంటర్ ద్వారా హిందూ ధార్మిక సంస్థల వారు ఆదివారం విరివిగా భద్రాద్రి సీతారామచంద్ర స్వామి తలంబ్రాలను సామూహికంగా బుక్ చేసుకున్నట్లు బుకింగ్ నిర్వాహకులు శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఎస్ చంద్రశేఖర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఉమాపతి, తెల్కపల్లి ప్రకండ కార్యదర్శి జి శివకృష్ణ, సీనియర్ నాయకులు పి చంద్రమౌళి, ఎం.వెంకట్ రెడ్డి, టి.శ్రీనివాస చారి, కె వెంకటాచారి, ఎం.చిన్నారెడ్డి, నెల్లికుదురు రైతు నాయకులు ఎం చిన్న కురుమయ్య, ఇరువెంటి సాయిబాబు, కె.చెన్నబాబు, పి మల్లేష్, బలుస నరెందర్, కొత్త అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## విశ్వనామ సంవత్సర పంచాంగం ప్రారంభం

**తెలకపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ త్రిముఖదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో భాగ్యనగర వాస్తవ్యులు బ్రహ్మ శ్రీ రాళ్ళ బండిలంకేశ్వర సిద్ధాంతి గణించిన విశ్వావసునామ సంవత్సర సూర్య సిద్ధాంత విశ్వ కర్మణ పంచాంగాన్ని ఆదివారం పూజ చేసి పురోహితుల సమక్షంలో ప్రారంభించి ఆవిష్కరించినట్లు ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీమారోజు ఉమాపతి ఆచార్యులు తెలిపారు. పురోహితులు బ్రహ్మశ్రీ పోలోజు రామచార్యులు మారోజు ఉమాపతి ఆచార్యులు తుమ్మోజు శ్రీనివాసా ఆచార్యులు, చింతోజు శ్రీనివాసాచార్యులు, గన్నోజు రాఘవేంద్ర చార్యులు, తుమ్మోజు యాదయ్య చార్యులు, కాసోజు వెంకటా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మద్దూర్,మార్చి 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని లింగాల్చేడు వాగు నుంచి శనివారం రోజు రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మద్దూరు పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎక్కమేడ్ గ్రామానికి చెందిన బాలవర్ధన్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మద్దూరు పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ వివరించారు.

## సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మిదేవి స్వరూపం

**ఊట్కూరు,మార్చి 23 ప్రభాతవార్త :** ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి లోక కళ్యాణం కోసం గోమాత కళ్యాణ కార్యక్రమాన్ని ఐదవ సారి అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆదివారం రోజు శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పారా శ్రీ స్వామి అంబాత్రయ క్షేత్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2021 లో మొదటిసారి గోమాత కల్యాణం నిర్వహించామని ఏప్రిల్ 4వ తేదీన శుక్రవారం రోజు 9: 9 నిమిషాలకు 5వ సారి నిర్వహించనున్న గోమాత కళ్యాణానికి వధువు పేరు అరుంధతి వరుడు పేరు వశిష్ట వధూవరులకు గోమాత కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఆహ్వానం అందజేయడం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మిదేవి స్వరూపమని గోమాత ఆరాధనతో సకల దేవుళ్ళ పూజాఫలం లభిస్తుందని తెలిపారు. కావున లోక కళ్యాణం కోసమే గోమాత కల్యాణమని గోమాత ఆధారంతో సకల దేవతల పూజ ఫలం లభిస్తుందని కావున హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

